ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | మంగళవారం 22, సెప్టెంబర్ 2026 | పేజీలు: 4 | వెల: రూ.1



## భారత్–న్యూజిలాండ్ ఎఫ్‌టీఏ.. అక్టోబర్ 20 నుంచి అమలు

- దసరా రోజు నుంచి అమల్లోకి రానున్న స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం
- ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులకు ఊతం
- భారత ఉత్పత్తులపై న్యూజిలాండ్‌లో సుంకాల తొలగింపు
- 15 ఏళ్లలో భారత్‌లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు అవకాశం
- న్యూజిలాండ్ సాంకేతికతతో భారత వ్యవసాయానికి ప్రయోజనం

2



# జూరాల వద్ద రైతుల ఆందోళన

02

- రైతులను అడ్డుకున్న పోలీసులు.. వాగ్వాదం, తోపులాట
- పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు
- రైతుల ఆందోళనతో జూరాల వద్ద ఉద్రిక్తత
- భారీగా మోహరించిన పోలీసులు
- రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కూడా అక్కడే
- కుడి కాలువకు నీరు విడుదల చేయాలని రైతుల డిమాండ్
- నేతల అరెస్టులపై కేటీఆర్ ఆగ్రహం

- సాగునీరు విడుదల చేయాలని అన్నదాతల డిమాండ్
- జూరాల ప్రాజెక్టు వద్ద బీఆర్ఎస్ నేతలతో కలిసి ధర్నా
- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అరెస్టు



## ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు

- గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- అర్హులందరికీ ఇళ్లు వచ్చే వరకు పథకం కొనసాగింపు
- విడతల వారీగా ఇళ్ల నిర్మాణం చేపడతామని వెల్లడి
- రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్లకు శంకుస్థాపన
- 2.85 ఎకరాల్లో టవర్ల నిర్మాణం
- లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు పత్రాల పంపిణీ
- వచ్చే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో టవర్ల పనులు ప్రారంభం
- పార్టీతో సంబంధం లేకుండా అర్హులకు ఇళ్లు ఇస్తామని వెల్లడి
- ఎల్3 కేటగిరీపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- బేస్‌మెంట్ పూర్తయిన ఎల్3 ఇళ్లకు నిధులు
- నిర్మాణం ప్రారంభించని అనర్హుల ఇళ్ల కేటాయింపులు రద్దు

హైదరాబాద్, (ప్రజాస్వరం):

క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందే వరకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విడతల వారీగా కొనసాగిస్తామని చెప్పారు. హైదరాబాద్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గంలో మల్కంచెరువు వెనుక 2.85 ఎకరాల్లో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు పత్రాలను అందజేశారు.

పేదల కోసం నగరంలోని ప్రధాన ప్రాంతాల్లోనే ఇందిరమ్మ టవర్లను నిర్మిస్తున్నామని మిగతా 2లో..



## అయోధ్య రామాలయంలో 105 సార్లు విరాళాల చోరీ

- సుప్రీంకోర్టుకు దర్యాప్తు వివరాలు వెల్లడించిన సిట్
- చోరీ దృశ్యాలు సీసీటీవీలో రికార్డైనట్లు వెల్లడి
- ఘటనలకు బాధ్యులైన వారిని గుర్తించినట్లు సమాచారం
- ఇప్పటివరకు 105 చోరీ ఘటనలు గుర్తించిన దర్యాప్తు సంస్థ
- కేసులో ఆధారాలను కోర్టుకు సమర్పించిన అధికారులు
- దర్యాప్తు త్వరలో పూర్తి చేస్తామని సొలిసిటర్ జనరల్ వెల్లడి
- సెప్టెంబర్ 25లోపు ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని ప్రకటన
- అరెస్టులు, ఆధారాలపై సిట్‌ను ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- దర్యాప్తు వివరాల కాపీలు ఇవ్వాలన్న పిటిషనర్ల అభ్యర్థన తిరస్కరణ
- చోరీ కేసు నేపథ్యంలో ట్రస్టులో పరిపాలనా మార్పులు

అయోధ్య, (ప్రజాస్వరం):

అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ కేసు దర్యాప్తులో 105 ఘటనలను గుర్తించినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ చోరీలకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో నమోదయ్యాయని, ఘటనలకు పాల్పడిన వారిని గుర్తించినట్లు వెల్లడించింది. కేసుపై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

సిట్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఇప్పటివరకు దర్యాప్తులో గుర్తించిన మిగతా 2లో..

## హెల్త్ ఇన్నోవేషన్స్‌కు తెలంగాణ ప్రధాన కేంద్రం

- టెక్నాలజీతో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ప్రకటన
- హైదరాబాద్‌లో సమగ్ర హెల్త్ ఇన్నోవేషన్ వ్యవస్థ అభివృద్ధి
- ఐటీ, ఫార్మా, లైఫ్‌సైన్సెస్, స్టార్టప్‌ల అనుసంధానం

**‘మెట్రిక్ ఎక్స్‌ప్లోరర్’ యాప్ ప్రారంభం**

- ప్రభుత్వ ఆస్పత్రుల నుంచి 50 మంది రోగులకు ఉచిత ప్రొటోకాల్
- ‘ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్’ కార్యక్రమానికి శ్రీకారం
- మధుమేహం, మెటబాలిక్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి
- జీవనశైలి సమాచార విశ్లేషణతో ముందస్తు గుర్తింపుకు అవకాశం
- దీర్ఘకాలిక వ్యాధులను తొలిదశలోనే గుర్తించాలని సూచన
- వైద్య నిపుణులు, పరిశోధకులు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని పిలుపు



2

## బీఆర్ఎస్ వల్లే జూరాల ఆయకట్టు ఎండుతోంది

- జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదు
- 20 టీఎంసీల గట్టు రిజర్వాయర్ నిర్మిస్తామన్న కేసీఆర్ హామీ ఏమైంది?
- జూరాల, భీమా ఆయకట్టుకు సింగోటం నుంచి నీళ్లు తెస్తామన్నారని వెల్లడి
- రిజర్వాయర్లు నిర్మించకపోవడం వల్లే నీటిని నిల్వ చేసుకోలేకపోతున్నామని వ్యాఖ్య
- పాలమూరు జిల్లాను ఎండబెట్టే ప్రయత్నం చేశారని ఆరోపణ
- గతంలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 30 శాతానికి మించలేదని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటా 43 శాతం వరకు ఉందని వెల్లడి
- నీటి కేటాయింపుల్లో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు రూ.15 టీఎంసీల సామర్థ్యంతో నిధులు



హైదరాబాద్, (ప్రజాస్వరం):

జూరాల ఆయకట్టుకు నీటిని అందించలేని పరిస్థితికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మిగతా 2లో..



## మోడల్ గా గ్రామపంచాయతీలు

- గ్రామాల అవసరాలకు అనుగుణంగా పనులకు ప్రాధాన్యం
- ఈ ఏడాది వచ్చే నిధులపై గ్రామసభల్లో చర్చ
- ఉపాధి హామీ కింద రూ.6,700 కోట్ల వ్యయం
- ప్రతి గ్రామంలో సగటున రూ.50 లక్షల పనులకు ప్రణాళిక
- పని కోరిన ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలని ఆదేశం
- ఉపాధితోపాటు సామాజిక ఆస్తుల కల్పనకు ప్రాధాన్యం
- జలసిరి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచన
- జిల్లాల వారీగా అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు
- క్షేత్రస్థాయిలో పర్యటించాలని అధికారులకు ఆదేశం

**పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క**

**గ్రామసభల్లో అభివృద్ధి ప్రణాళికలపై తీర్మానాలు చేయాలి**

హైదరాబాద్, (ప్రజాస్వరం):

రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దేలా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 2న నిర్వహించనున్న గ్రామసభల్లో ఈ ఏడాది చేపట్టాల్సిన పనులపై కార్యాచరణ ప్రణాళికను ప్రవేశపెట్టి తీర్మానాలు చేయాలని సూచించారు. గ్రామాల అవసరాలు, అందుబాటులో ఉన్న నిధులను పరిగణనలోకి తీసుకుని పనులకు ప్రాధాన్య క్రమం నిర్ణయించాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం మంత్రి సీతక్క ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. స్పెషల్ సీఎస్ దానకిషోర్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. అక్టోబర్ 2న జరగనున్న గ్రామసభలు, ఈ ఏడాది గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షించారు.

**గ్రామాల్లో రూ.50 లక్షల పనులకు ప్రణాళిక**

ఈ ఏడాది పంచాయతీలకు వచ్చే అన్ని నిధులపై గ్రామసభల్లో చర్చించాలని సీతక్క సూచించారు. ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో రూ.6,700 కోట్లను ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో సగటున రూ.50 లక్షల విలువైన పనులు చేపట్టేలా ప్రణాళిక మిగతా 2లో..

## తెలంగాణ ఉద్యమ కుటుంబాలకు రూ.15 లక్షల ఆర్థిక సాయం

- మండల రాజు కుటుంబానికి రూ.5 లక్షలు మంజూరు
- తెలంగాణ ఉద్యమ సమయంలో రాజు అదృశ్యం
- వృద్ధ తల్లిదండ్రుల పరిస్థితిపై ఎమ్మెల్యే విజ్ఞప్తి
- మానవతా దృక్పథంతో సాయం చేయాలని సీఎం ఆదేశం
- కేదారి దంపతుల కుటుంబానికి రూ.10 లక్షలు
- సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం
- ఉద్యమ సమయంలో ఉచితంగా భోజనం, టిఫిన్లు, టీలు అందించిన దంపతులు
- కుటుంబ సభ్యులకు సాయం అందించాలని హనుమకొండ కలెక్టర్‌కు ఆదేశం



హైదరాబాద్, (ప్రజాస్వరం):

తెలంగాణ ఉద్యమ సమయంలో అదృశ్యమైన మండల రాజు కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొర్లవీడు గ్రామానికి చెందిన మండల సమ్మిరెడ్డికి ఈ సాయం మంజూరు చేయాలని సూచించారు.

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేసిన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు. మండల రాజు 2013 జూన్ 20న ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో అదృశ్యమయ్యారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న రాజును పోలీసులు అరెస్టు చేసి చర్లపల్లి కేంద్ర కారాగారంలో నిర్బంధించారని ఎమ్మెల్యే తన లేఖలో పేర్కొన్నారు. ఆ తర్వాత ఆయన అదృశ్యమయ్యారని తెలిపారు.

మండల రాజు తన వృద్ధ తల్లిదండ్రులకు ఏకైక కుమారుడని ఎమ్మెల్యే వివరించారు. ప్రస్తుతం వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జీవనోపాధికి మిగతా 2లో..

# భారత్-న్యూజిలాండ్ ఎఫ్‌టీఏ.. అక్టోబర్ 20 నుంచి అమలు

- **దసరా రోజు నుంచి అమల్లోకి రానున్న స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం**
- **ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులకు ఊతం**
- **భారత ఉత్పత్తులపై న్యూజిలాండ్‌లో సుంకాల తొలగింపు**
- **15 ఏళ్లలో భారత్‌లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు అవకాశం**
- **న్యూజిలాండ్ సాంకేతికతతో భారత వ్యవసాయానికి ప్రయోజనం**
- **పెరుగుతున్న దేశీయ డిమాండ్‌కు సాంకేతికత ఉపయోగపడుతుందని వెల్లడి**
- **ఏప్రిల్ 27న ఇరుదేశాల మధ్య ఒప్పందం**
- **భారత్-న్యూజిలాండ్ భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని గోయల్ వ్యాఖ్య**

**నేషనల్‌బ్యూరో, (ప్రజాస్వరం):**

భారత్‌న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) అక్టోబర్ 20 నుంచి అమల్లోకి రానుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. దసరా సందర్భంగా ఈ ఒప్పందం ప్రారంభం కానుందని వెల్లడించారు. ఎఫ్‌టీఏతో ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

భారత్, న్యూజిలాండ్ మధ్య ఏప్రిల్ 27న స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరింది. ఒప్పందం ప్రకారం భారత్ నుంచి న్యూజిలాండ్‌కు ఎగుమతి చేసే ఉత్పత్తులపై సుంకాలు తగ్గడం లేదా తొలగించడం ద్వారా భారత ఎగుమతిదారులకు మార్కెట్ అవకాశాలు పెరగనున్నాయని గోయల్ తెలిపారు.

**15 ఏళ్లలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు**

ఎఫ్‌టీఏ ద్వారా వచ్చే 15 ఏళ్లలో న్యూజిలాండ్ నుంచి భారత్‌లో 20 బిలియన్ అమెరికన్ డాలర్ల వరకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఏర్పడుతుందని గోయల్ తెలిపారు. ఈ ఒప్పందం ఇరుదేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.

న్యూజిలాండ్‌తో బలమైన భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు భారత్ కట్టుబడి ఉందని మంత్రి చెప్పారు. వాణిజ్య సంబంధాలతో పాటు పెట్టుబడులు, సాంకేతిక సహకారానికి కూడా ఈ ఒప్పందం దోహదం చేస్తుందని తెలిపారు.

**వ్యవసాయానికి సాంకేతికత**

ఎఫ్‌టీఏ భారత వ్యవసాయ రంగంపైనా ప్రభావం చూపుతుందని గోయల్ చెప్పారు. న్యూజిలాండ్ నుంచి వచ్చే సాంకేతికత భారత అవసరాలకు, పెరుగుతున్న డిమాండ్‌కు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. దీంతో ఇరుదేశాల మధ్య వస్తువులు, సేవల వాణిజ్యంతోపాటు సాంకేతికత, పెట్టుబడుల భాగస్వామ్యానికి కూడా కొత్త అవకాశాలు ఏర్పడతాయని మంత్రి వివరించారు.

# అయోధ్య రామాలయంలో 105 సార్లు విరాళాల చోరీ

**మొదటిపేజీ తరువాయి**

అంశాలను కోర్టుకు వివరించారు. సీసీటీవీ ఫుటేజీతోపాటు ఇతర ఆధారాలను సేకరించినట్లు తెలిపారు. దర్యాప్తు ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని, సెప్టెంబర్ 25లోపు ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని కోర్టుకు వెల్లడించారు.

**అరెస్టులు, ఆధారాలపై ప్రశ్నలు**

విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కేసులో ఇప్పటివరకు ఎంతమందిని అరెస్టు చేశారని సిట్‌ను ప్రశ్నించింది. దర్యాప్తులో ఆధారాల సేకరణ ఎంతవరకు పూర్తయిందో కూడా అడిగి తెలుసుకుంది. దీనికి సొలిసిటర్ జనరల్ వివరాలు వెల్లడించారు.

సిట్ ఇప్పటివరకు సేకరించిన సీసీటీవీ ఫుటేజీ, ఇతర ఆధారాలను కోర్టుకు సమర్పించింది. కేసు దర్యాప్తుకు సంబంధించిన పత్రాల కాపీలను తమకు ఇవ్వాలని పిటిషనర్లు కోరగా.. సుప్రీంకోర్టు ఆ అభ్యర్థనను తిరస్కరించింది.

**ట్రస్టులో పరిపాలనా మార్పులు**

విరాళాల చోరీ కేసులో తన డ్రైవర్ అరెస్టు కావడంతో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్, మరో సభ్యుడు అనిల్ మిశ్రా తమ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనంతరం ట్రస్టులో సీఈవో నేతృత్వంలో పరిపాలనా వ్యవస్థను ఏర్పాటు చేశారు. మాజీ సైనికాధికారి జితేంద్ర మిశ్రాను సీఈవోగా నియమించారు.దర్యాప్తు పూర్తయిన తర్వాత కేసులో తదుపరి చర్యలు తీసుకుంటామని సిట్ సుప్రీంకోర్టుకు తెలిపింది.

# బీఆర్ఎస్ వల్లే జూరాల ఆయకట్టు ఎండుతోంది

**మొదటిపేజీ తరువాయి**

ఆరోపించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టును సందర్శించిన ఆయన.. బీఆర్ఎస్ హయాంలో జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ నిర్మించకపోవడాన్ని ప్రశ్నించారు. వరదలు లేని సమయంలో ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తే భవిష్యత్తులో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తవా అని ప్రశ్నించారు.కేసీఆర్ గతంలో 20 టీఎంసీల గట్టు రిజర్వాయర్‌ను నిర్మిస్తామని చెప్పారని జూపల్లి గుర్తు చేశారు. జూరాల, భీమా ఆయకట్టుకు సింగోటం నుంచి నీటిని తీసుకొస్తామని కూడా హామీ ఇచ్చారని తెలిపారు. పాలమూరు ప్రాంతంపై అంత ప్రేమ ఉంటే అప్పట్లో అవసరమైన రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. రిజర్వాయర్లు నిర్మించకపోవడం వల్లే ప్రస్తుతం నీటిని నిల్వ చేసుకునే అవకాశం లేకుండా పోయిందని ఆరోపించారు.

కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాపైనా జూపల్లి వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణకు కృష్ణా నీటిలో 30 శాతానికి మించి వాటా దక్కలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వాటా 43 శాతం వరకు ఉందని పేర్కొన్నారు. నీటి కేటాయింపుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని స్పష్టం చేశారు.

గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి 15 టీఎంసీల సామర్థ్యంతో నిధులు కేటాయించామని జూపల్లి తెలిపారు. ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి మరింత నీరు వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని సరైన పద్ధతిలో వినియోగించుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. వచ్చే సీజన్‌లో నీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడతామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

# ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు

**మొదటిపేజీ తరువాయి**



పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నగరానికి దూరంగా, ప్రజలకు అనుకూలంగా లేని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం జరిగిందని ఆయన విమర్శించారు. ప్రస్తుతం రద్దీగా ఉండే, విలువైన ప్రాంతాల్లో టవర్లు నిర్మించి పేదలకు ఇళ్లు అందిస్తున్నామని చెప్పారు.

ఇళ్ల కేటాయింపులో లబ్ధిదారుల రాజకీయ అనుబంధాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని మంత్రి స్పష్టం చేశారు. అర్హత ఉన్నవారికి పార్టీతో సంబంధం లేకుండా ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. వచ్చే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు.

**ఎల్3 కేటగిరీపై నిర్ణయం**

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనలో అనర్హులుగా గుర్తించిన కొంతమందిని అధికారులు ఎల్3 కేటగిరీలో చేర్చిన నేపథ్యంలో ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుందని పొంగులేటి తెలిపారు. ఎల్3 కేటగిరీలో ఉన్నప్పటికీ ఇప్పటికే ఇళ్ల నిర్మాణం ప్రారంభించిన వారికి ప్రత్యేక అనుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు.

బేస్‌మెంట్ పూర్తయిన ఎల్3 కేటగిరీ ఇళ్లకు కూడా నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అయితే ఇల్లు మంజూరైనప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించని అనర్హుల కేటాయింపులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు.ఎల్3 కేటగిరీలో అనర్హులుగా గుర్తించిన వారి కేటాయింపులను రద్దు చేసి, అర్హులైన వారికి ఆ అవకాశాన్ని కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

# హెల్త్ ఇన్నోవేషన్స్‌కు తెలంగాణ ప్రధాన కేంద్రం

- **ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి**
- **టెక్నాలజీతో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ప్రకటన**
- **హైదరాబాద్‌లో సమగ్ర హెల్త్ ఇన్నోవేషన్ వ్యవస్థ అభివృద్ధి**
- **ఐటీ, ఫార్మా, లైఫ్‌సైన్సెస్, స్టార్టప్‌ల అనుసంధానం**
- **'మెట్రిక్ ఎక్స్‌ప్లోరర్' యాప్ ప్రారంభం**
- **ప్రభుత్వ ఆస్పత్రుల నుంచి 50 మంది రోగులకు ఉచిత ప్రొటోకాల్**
- **'ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్' కార్యక్రమానికి శ్రీకారం**
- **మధుమేహం, మెటబాలిక్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి**
- **జీవనశైలి సమాచార విశ్లేషణతో ముందస్తు గుర్తింపుకు అవకాశం**
- **దీర్ఘకాలిక వ్యాధులను తొలిదశలోనే గుర్తించాలని సూచన**
- **వైద్య నిపుణులు, పరిశోధకులు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని పిలుపు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

హెల్త్ ఇన్నోవేషన్స్‌కు తెలంగాణను ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వైద్య రంగంతో అనుసంధానించడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన 'హోమా CME 2026' జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 'ది న్యూ పారాడైమ్' పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఐటీ, ఫార్మా, లైఫ్‌సైన్సెస్, స్టార్టప్‌లను హెల్త్‌కేర్ రంగంతో అనుసంధానం చేస్తున్నామని శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లో సమగ్ర హెల్త్ ఇన్నోవేషన్ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. వైద్య రంగంలో కొత్త సాంకేతికతలను పరీక్షించి, వాటి ఉపయోగాన్ని ప్రజలకు అందించేలా 'ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు.

**50 మంది రోగులకు ఉచిత ప్రొటోకాల్**

'మెట్రిక్ ఎక్స్‌ప్లోరర్' అనే మెటబాలిక్ కాలిక్యులేటర్ యాప్‌ను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల నుంచి 50 మంది రోగులకు ఉచిత ప్రొటోకాల్ అందిస్తున్నామని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వైద్య సేవల్లో వినియోగించడం ద్వారా రోగులకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు.

**మధుమేహంపై ప్రత్యేక దృష్టి**

మధుమేహం, మెటబాలిక్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని శ్రీధర్‌బాబు అన్నారు. జీవనశైలికి సంబంధించిన సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని చెప్పారు. దీర్ఘకాలిక వ్యాధులను తొలిదశలోనే గుర్తించి చికిత్స అందించాలని సూచించారు.



# మోడల్ గా గ్రామపంచాయతీలు

**మొదటిపేజీ తరువాయి**

రూపొందిస్తున్నామని చెప్పారు.

ఉపాధి హామీ పనులు కోరిన ప్రతి ఒక్కరికీ పని కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేవలం ఉపాధి కల్పించడానికే పరిమితం కాకుండా గ్రామాలకు ఉపయోగపడే సామాజిక ఆస్తులను కూడా పెద్ద సంఖ్యలో నిర్మించాలని సూచించారు.

**జలసిరిపై ప్రత్యేక దృష్టి**

జలసిరి కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామాల అభివృద్ధి పనుల పురోగతిని రాష్ట్రస్థాయి అధికారులు జిల్లాల వారీగా పర్యవేక్షించాలని సూచించారు. ఇందుకోసం వారికి ప్రత్యేకంగా మానిటరింగ్ బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఎదురయ్యే పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు.



**క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరి**

అధికారులు సమీక్షా సమావేశాలకే పరిమితం కాకుండా గ్రామాల్లో పర్యటించాలని మంత్రి స్పష్టం చేశారు. రెండు రోజుల పాటు జిల్లాల్లో క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి గ్రామాల్లోని సమస్యలను నేరుగా తెలుసుకోవాలని సూచించారు. గ్రామసభల్లో ప్రజలు గుర్తించే అవసరాలకు అనుగుణంగా పనులను చేపట్టేలా ప్రణాళికలు రూపొందించాలని సీతక్క ఆదేశించారు.

# జూరాల వద్ద రైతుల ఆందోళన

- **సాగునీరు విడుదల చేయాలని అన్నదాతల డిమాండ్**
- **జూరాల ప్రాజెక్టు వద్ద బీఆర్ఎస్ నేతలతో కలిసి ధర్నా**
- **రైతులను అడ్డుకున్న పోలీసులు.. వాగ్వాదం, తోపులాట**
- **మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అరెస్టు**
- **పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు**
- **రైతుల ఆందోళనతో జూరాల వద్ద ఉద్రిక్తత**
- **భారీగా మోహరించిన పోలీసులు**
- **రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కూడా అక్కడే**
- **కుడి కాలువకు నీరు విడుదల చేయాలని రైతుల డిమాండ్**
- **నేతల అరెస్టులపై కేటీఆర్ ఆగ్రహం**

**జూరాల, (ప్రజాస్వరం):**

జూరాల ప్రాజెక్టు వద్ద సోమవారం రైతుల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. జూరాల కుడి కాలువకు సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కూడా రైతులతో కలిసి ధర్నాలో పాల్గొనేందుకు రావడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. అనంతరం చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

జూరాల ఆయకట్టుకు సాగునీరు విడుదల చేయాలని కోరుతూ రైతులు తొలుత జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌ను ముట్టడించారు. అక్కడి నుంచి ర్యాలీగా జమ్మిచేడు వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం జూరాల ప్రాజెక్టు వద్దకు చేరుకున్న రైతులు.. కుడి కాలువకు నీటిని విడుదల చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**ప్రాజెక్టు వద్ద తోపులాట**

రైతులు పెద్ద సంఖ్యలో ప్రాజెక్టు వద్దకు చేరుకోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు కొంతమంది రైతులను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. ఓఎస్సై ఓ రైతును అడ్డుకోవడం, గల్లా పట్టుకోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. అనంతరం చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని పోలీస్‌స్టేషన్‌కు తరలించడంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. రైతులు కూడా పోలీసుల తీరును నిరసిస్తూ ఆందోళనకు దిగారు. దీంతో జూరాల ప్రాజెక్టు పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు కూడా అక్కడే ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.


**నీటి విడుదలే ప్రధాన డిమాండ్**

జూరాల కుడి కాలువకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు. పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే సాగునీరు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నీటిని విడుదల చేసే వరకు ఆందోళన విరమించబోమని రైతు సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు.

**నేతల అరెస్టులపై కేటీఆర్ స్పందన**

రైతుల ఆందోళన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. జూరాల ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలని రైతుల తరపున డిమాండ్ చేసిన ఉమ్మడి పాలమూరు జిల్లా బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం సరికాదని అన్నారు. మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సి.లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలను నిర్బంధించారని పేర్కొన్నారు.

జూరాల ప్రాజెక్టులో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ సాగునీరు విడుదల చేయడం లేదని కేటీఆర్ ఆరోపించారు. తాగునీటి అవసరాలకు పరిమిత నీరు సరిపోతుందని, మిగిలిన నీటిని ఆయకట్టుకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నేతలను విడుదల చేసి, జూరాల ఆయకట్టు రైతులకు వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు.జూరాల వద్ద రైతుల ఆందోళన, బీఆర్ఎస్ నేతల నిరసనల నేపథ్యంలో పరిస్థితి ఉద్రిక్తంగానే కొనసాగుతోంది. నీటి విడుదలపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై రైతులు, రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.



# తెలంగాణ ఉద్యమ కుటుంబాలకు రూ.15 లక్షల ఆర్థిక సాయం

**మొదటిపేజీ తరువాయి**

ఆధారం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ అమరవీరుల కోటా కింద మానవతా దృక్పథంతో కుటుంబానికి సాయం చేయాలని కోరారు. దీంతో రూ.5 లక్షలు మంజూరు చేయాలని సీఎం ఆదేశించారు.

**కేదారి దంపతుల కుటుంబానికి రూ.10 లక్షలు**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో సేవలందించిన దివంగత లింగాల కేదారి, ఆయన భార్య దివంగత పుష్పలత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మొత్తాన్ని సీఎం సహాయ నిధి నుంచి మంజూరు చేశారు.

హనుమకొండ శాంతినగర్, పోస్టల్ కాలనీకి చెందిన కేదారి దంపతులు సాధారణ హోటల్ నిర్వహించేవారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులకు ఉచితంగా భోజనం, టిఫిన్లు, టీలు అందించారు. అన్నం వృథా చేయకూడదన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.కేదారి సెప్టెంబర్ 9న, పుష్పలత సెప్టెంబర్ 10న జరిగిన విషాద ఘటనలో మృతి చెందారు. వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్న సీఎం ఆదేశాల మేరకు సీఎం ఓఎస్డీ రూ.10 లక్షల సాయాన్ని మంజూరు చేశారు.

ఈ మొత్తాన్ని అర్హులైన చట్టబద్ధ వారసులు, కుటుంబ సభ్యులకు అందేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్‌ను అధికారులు ఆదేశించారు.

# చెన్నాపురం చెరువులో వినాయక నిమజ్జనం ప్రారంభం

- **క్రేన్ సౌకర్యం ఏర్పాటు చేసిన మున్సిపల్ అధికారులు**

**జవహర్ నగర్, సెప్టెంబర్ 21, (ప్రజాస్వరం):**

గణేష్ ఉత్సవ సమితి సూచనతో మున్సిపల్ అధికారులు జవహర్ నగర్ పరిధిలోని చెన్నాపురం చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశారు.జవహర్ నగర్, చంద్రపురి కాలనీ డివిజన్ వివిధ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ప్రత్యేకంగా క్రేన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.నిమజ్జనం అనంతరం వ్యర్థాలను తొలగించేందుకు సిబ్బందిని కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.





# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- **ఫిర్యాదుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాలి...**
- **జాప్యం లేకుండా సమస్యలు పరిష్కరించాలి..**
- **ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు...**

**మెదక్ సెప్టెంబర్ 21 (ప్రజా స్వరం)**

ప్రజావాణిలో అందే ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్రంగా విచారణ చేపట్టి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయరాదని, విచారణలోని పురోగతిని ఫిర్యాదుదారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.






## తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం గేటుకు ఎర్రటి వస్త్రం.. లేఖతో కలకలం

**తూప్రాన్ సెప్టెంబర్ 21 (ప్రజా స్వరం )**

మెదక్ జిల్లా తూప్రాన్ లో కలకలం మున్సిపల్ కార్యాలయం గేటుకు ఎర్రటి వస్త్రం కట్టి లేఖ విడుదల చేసిన AP TH .

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం కలకలం రేగింది.


కార్యాలయం ప్రధాన గేటుకు గుర్తుతెలియని వ్యక్తులు ఎర్రటి వస్త్రాన్ని కట్టి, ఓ లేఖను ఉంచి వెళ్లారు.

ఆ లేఖలో 10 మంది విప్లవ యోధులకు ఉరిశిక్ష విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పలు అంశాలను ప్రస్తావించారు

లేఖను గుర్తించిన మున్సిపల్ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు లేఖను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. లేఖను ఎవరు ఉంచారు, దీని వెనుక ఎవరున్నారు అనే విషయాలపై ఆరా తీస్తున్నారు.

మున్సిపల్ కార్యాలయం గేటుకు ఎర్రటి వస్త్రం కట్టి లేఖను ఉంచిన ఘటన తూప్రాన్ లో చర్చనీయాంశంగా మారింది.



## గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన పద్మ దేవేందర్‌రెడ్డి

**మెదక్ సెప్టెంబర్ 21 (ప్రజా స్వరం)**

మెదక్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ మాయ గంగమని మల్లేశం, మాయ శ్రీనివాస్ నివాసంలో ప్రతిష్ఠించిన గణనాథుడిని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం మాయ గంగమని మల్లేశం పద్మ దేవేందర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్లు దీపక్‌కుమార్, జుబేర్ అహ్మద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహణ కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్

**మెదక్ సెప్టెంబర్ 21 (ప్రజా స్వరం)**

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలను అక్టోబర్ 4న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి, మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. ఎన్నికలకు సంబంధించి తుది సభ్యుల జాబితాను ప్రచురించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 24 న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మెదక్ ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారు. 25న నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రకటన, 26న నామినేషన్ల ఉపసంహరణ, తుది జాబితా, గుర్తుల కేటాయింపు చేపడతారు. అక్టోబర్ 4న అవసరమైన పక్షంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహించి, సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతారు. అనంతరం ఫలితాలను ప్రకటించి ఆఫీస్ బేరర్ల ఎన్నిక నిర్వహిస్తారు. నామినేషన్ ఫీజుగా రూ.10 వేల తిరిగి చెల్లించని రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల వివరాల కోసం 9346999257 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.




# 50 గంటల పాటు కళా జాతర నిర్వహణ....

- **వాల్ పోస్టర్ ఆవిష్కరించిన రైతు కూలీ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు బోనాల స్వామి....**

**మెదక్ సెప్టెంబర్ 21 (ప్రజా స్వరం)**



అరుణోదయ విమలక్క 50 ఏళ్ల కళా, సాంస్కృతిక ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఈ నెల 26, 27, 28 తేదీల్లో 50 గంటల పాటు ప్రజా కళా జాతర నిర్వహించనున్నట్లు రైతు కూలీ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు బోనాల స్వామి తెలిపారు. సోమవారం మెదక్ లోని గుల్షన్ క్లబ్ వద్ద ప్రజా సంఘాల నాయకులతో కలిసి కళా జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమలక్క ఐదు దశాబ్దాలుగా ప్రజా ఉద్యమాల్లో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ ఈ కళా జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి లోని ఆర్టీసీ కళా మండపంలో ఆట, పాట, మాటలతో 50 గంటల పాటు కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. జిల్లాలోని కళాకారులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మేధావులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తూప్రాన్ లో 47 ఏళ్ల చరిత్ర కలిగిన సిద్ధి వినాయకుడి నిమజ్జనానికి సర్వం సిద్ధం

- **ఘనంగా మహా అన్నదానం**

**తూప్రాన్ సెప్టెంబర్ 21 (ప్రజా స్వరం ) ప్రతినిధి**



మెదక్ జిల్లా తూప్రాన్పట్టణంలోని వినాయక నగర్ లో మొట్టమొదటి వినాయకుడు.. 46 ఏళ్లుగా నవరాత్రులు 47వ సంవత్సరం పూర్తి చేసుకున్న శ్రీ సిద్ధివినాయక అసోసియేషన్ నిమజ్జనం కోసం సర్వం సిద్ధం చేశారు సోమవారం రోజు మహా అన్నదానం

మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో మొట్టమొదటి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి 46 సంవత్సరాలుగా వినాయక నవరాత్రులను ఘనంగా జరుపుకుంటున్న శ్రీ సిద్ధివినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఏడాది 47వ సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి.

47వ సంవత్సరం పూర్తి చేసుకుని నిమజ్జనానికి సిద్ధంగా ఉన్న గణపయ్య వద్ద సోమవారం రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై, ప్రసాదాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 47 ఏళ్లుగా తూప్రాన్ లో వినాయక ఉత్సవాలకు ఆద్యుడిగా నిలిచిన సిద్ధి వినాయకుడి ఉత్సవాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. నిమజ్జన ఏర్పాట్లు కూడా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.సిద్ధివినాయక సభ్యులు జె కృష్ణ గౌడ్ రాహుల్ గౌడ్ రమేష్ గౌడ్ నాగరాజ్ ప్రణయ్ కార్తీక్ లక్ష్మి నారాయణ మహేష్ బాను సంతోష్ పన్నీ తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన..

**నార్సింగ్, ( ప్రజా స్వరం ) సెప్టెంబర్ 21**

నార్సింగ్ మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. భక్తుల కోర్కెలు తీర్చే విఘ్నేశ్వరుడి ఉత్సవాల్లో భాగంగా, స్థానిక శ్రీ సరస్వతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సోమవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా, కన్నులపండువగా నిర్వహించారు.

వినాయక నవరాత్రుల పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ పూజా కార్యక్రమానికి మహిళలు చాలా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాంప్రదాయ దుస్తులు ధరించి, పూజా సామాగ్రితో తరలివచ్చిన మహిళలతో వినాయక మండపం భక్తిభావంతో మురిసిపోయింది. వేద పండితుల మంత్రోచ్చారణలు నడుమ మహిళలందరూ ఒకేచోట కూర్చుని ఏకమనస్సుతో గణనాథునికి, లక్ష్మీస్వరూపానికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ లోక కల్యాణం కోసం, తమ కుటుంబాలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని విఘ్ననాయకుడిని వేడుకున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా శ్రీ సరస్వతి యూత్ సభ్యులు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో శ్రీ సరస్వతి యూత్ అసోసియేషన్ సభ్యులు కీలక పాత్ర పోషించారు. మైలారం శ్వేత, మాధవి, లావణ్య, బాలమణి, భాగ్య, సునీత, రామవ్వ, నిమ్మ స్వప్న, ధర్మకర్ తులసి లతో పాటు



పలువురు కమిటీ సభ్యులు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వచ్చిన మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకున్నారు. పూజానంతరం భక్తులందరికీ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# మెదక్ ను నంబర్ వన్ గా తీర్చిదిద్దుతాం....

- **అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధే లక్ష్యం..**
- **ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు...**

**మెదక్ సెప్టెంబర్ 21 (ప్రజా స్వరం)**


మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నంబర్‌వన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని మంజీరా గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీపై నిర్లక్ష్యం జరిగిందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం అర్హులైన కుటుంబాలను గుర్తించి స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకొచ్చి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతిరాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.






## రజనీకాంత్ X ఎస్‌జే సూర్య

అగ్రకథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'జైలర్ 2'. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. విజయవంతమైన 'జైలర్'కి సీక్వెల్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. రమ్యకృష్ణ, శివరాజ్‌కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అక్టోబరు 15న థియేటర్లలోకి రానుందీ చిత్రం. ఈ నేపథ్యంలోనే ప్రచార కార్యక్రమాల్ని పరుగులు పెట్టిస్తోంది చిత్రబృందం. ఇందులో భాగంగానే ఇటీవలే నటుడు ఎస్‌జే సూర్య... ఈ చిత్రంలో బోధీ అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ ప్రోమోను విడుదల చేసింది. ఈ వీడియోలో కళ్లద్దాలు పెట్టుకొని స్టైలిష్ లుక్‌లో కనిపిస్తూ సినీప్రియుల్ని ఆకట్టుకుంటున్నారాయన. ఈ సినిమాలో రజనీకాంత్‌ను ఢీ కొట్టే పాత్రలో సూర్య కనిపించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు కాంత అనే పాత్రలో విద్యాబాలన్ కనిపించనున్నట్లు వెల్లడించాయి చిత్రవర్గాలు.





## రియల్ లైఫ్‌లో భార్యభర్తలైనా ఖచ్చితంగా ఆ నియమాలు పాటించాల్సిందే

రాధికా ఆప్టే, సిద్ధార్థ్, అదితి రావు హైదరీ, విజయ్ వర్మ, కొంకణా సేన్ శర్మ, అభిషేక్ బెనర్జీ, అలీ ఫజల్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన నెట్‌ఫ్లిక్స్ ఆంథాలజీ సిరీస్ 'లస్ట్‌స్టోరీస్ 3'. ఇందులో మహిళల కోణంలో కోరిక, సంబంధాలు, సాన్నిహిత్యాన్ని చూపించారు. విక్రమాధిత్య మొత్వానే, కిరణ్ రావు, శకున్ బాత్రా, విశాల్ భరద్వాజ్ లాంటి స్టార్ డైరెక్టర్లు తెరకెక్కించిన ఈ సిరీస్ సెప్టెంబర్ 18 నుంచి స్ట్రీమింగ్ అవుతూ ఆడియెన్స్‌ను విశేషంగా అలరిస్తోంది. ముఖ్యంగా నిజ జీవితంలో భార్యాభర్తలైన సిద్ధార్థ్, అదితి ఈ సిరీస్‌లో స్క్రీన్ షేర్ చేసుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సిద్ధార్థ్.. ఇంటిమేట్ సీన్స్‌లో నటించేటప్పుడు తెర వెనుక జరిగే విషయాలపై ఓపెన్‌గా మాట్లాడారు. సినిమాల్లో రొమాంటిక్ సన్నివేశాలను చిత్రీకరించేటప్పుడు సెట్స్‌లో వాతావరణం చాలా ప్రొఫెషనల్‌గా, సేఫ్‌గా ఉంటుందని సిద్ధార్థ్ స్పష్టం చేశారు. ఇంటిమసీ కోఆర్డినేటర్ల పర్యవేక్షణలోనే ఇలాంటి సీన్స్ షూట్ చేస్తారని చెప్పారు. ఆ సమయంలో సెట్‌లో కేవలం అత్యవసరమైన 20 మంది సిబ్బంది మాత్రమే ఉంటారని, మిగతా ఎవరినీ అనుమతించరని తెలిపారు.

నటీనటుల భద్రతకు, వాళ్ల కంఫర్ట్‌కు ఎంతో ప్రాధాన్యత ఇస్తారని, సెట్‌లో ఎవరైనా తాకాల్సి వస్తే ముందుగా యాక్టర్స్ పర్మిషన్ తీసుకోవడం రూల్ అని చెప్పారు. అంతేకాకుండా, నటీనటులకు ముందే తెలిసిన ఒక మహిళా క్రూ మెంబర్ కూడా అక్కడ కచ్చితంగా ఉండేలా చూస్తారన్నారు. షూటింగ్ సమయంలో ఇద్దరి మధ్య దూరం పాటించేందుకు పరుపులు లేదా దిండ్లు వాడటం వంటి రూల్స్ పాటిస్తామని సిద్ధార్థ్ వెల్లడించారు. రియల్ లైఫ్‌లో కపుల్ అయినప్పటికీ, కెమెరా ముందు మాత్రం ప్రొఫెషనల్ నిబంధనలు పక్కాగా ఫాలో కావాల్సిందేనని ఆయన తేల్చిచెప్పారు. సెట్‌లో ఇబ్బందిగా భావించే నటీనటులకు అండగా ఉండటమే ఇంటిమసీ కోఆర్డినేటర్ మెయిన్ డ్యూటీ అని చెప్పారు. ఏ పనైనా నటీనటులకు పూర్తి అవగాహన ఇచ్చే చేపిస్తారని, ఎవరినీ బలవంతం చేయరని తెలిపారు. కెమెరా ముందు యాక్టర్స్ ఫ్రీగా నటించాలంటే మాత్రం డైరెక్టర్, కెమెరామెన్, యాక్టర్ మధ్య మంచి నమ్మకం ఉండటం చాలా ముఖ్యం అని సిద్ధార్థ్ చెప్పుకొచ్చారు.

## ముగ్గురు భామలతో వెంకటేష్ మాస్ స్టెప్స్..



విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఫుల్ లెంత్ ఫన్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47 – ఏకే 47'. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, హారిక & హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. అక్టోబర్ 2, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ తాజాగా, మ్యూజికల్ జర్నీని ప్రారంభించినట్లు ప్రకటించారు. ప్రమోషన్స్‌లో దూసుకుపోయేందుకు చిత్రబృందం సిద్ధమైంది. సినిమాలోని మొదటి పాట 'నారాయణమ్మ' అని సాగే సాంగ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది.

ఈ సెన్సేషనల్ సాంగ్ అద్భుతమైన వైబ్‌తో సెప్టెంబర్ 22న విడుదల కానుందని చిత్రబృందం వెల్లడించింది. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్. థమన్ ఈ చిత్రానికి అదిరిపోయే మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ ఫస్ట్ సింగిల్‌తో ఒక నయా బ్యాంగర్ ట్యూన్ లోడింగ్ అవుతోందని, ఆల్బమ్‌లోనే ఇది బిగ్గెస్ట్ చార్ట్‌బస్టర్‌గా నిలుస్తుందని మేకర్స్ ఫుల్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. అయితే ఈ పాటలో వెంకటేష్‌తో పాటు శ్రీనిధి శెట్టి, నివేతా పేతురాజ్, డింపుల్ హయాతి కలిసి స్టెప్స్ వేయడం విశేషం. నారా రోహిత్, పూజిత పొన్నాడ, రావు రమేష్, సత్య తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలోని ఫస్ట్ సింగిల్ కోసం వెంకీ మామ ఫ్యాన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## హిట్ కాంబో రిపీట్.. తొమ్మిదేళ్ల తర్వాత టాలీవుడ్‌కు రీఎంట్రీ ఇస్తున్న శ్వేతా బసు ప్రసాద్!



టాలీవుడ్‌లో ఒకప్పుడు ట్రెండ్ సెట్ చేసిన క్యూట్ కపుల్ వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్ జోడీ చాలా కాలం తర్వాత మరోసారి తెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతోంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు తెరకెక్కించిన 'కొత్త బంగారు లోకం' చిత్రంలో బాలు, స్వప్న పాత్రలుగా వీరు చేసిన అల్లరి, చూపిన కెమిస్ట్రీ ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోతుందనడంలో అతిశయోక్తి లేదు.. అప్పట్లో ఈ సినిమా యూత్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సక్సెస్‌ఫుల్ జోడీ మళ్లీ రిపీట్ కానుందనే పోస్టులు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. వీరి ఆన్‌స్క్రీన్ జోడీని ఇష్టపడే ఫ్యాన్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాతో శ్వేతా బసు ప్రసాద్ టాలీవుడ్‌కు రీఎంట్రీ ఇస్తుండటం ఈ ప్రాజెక్ట్‌కే హైలైట్‌గా నిలిచింది.


ఆమె చివరిసారిగా తెలుగులో 2017లో 'మిక్చర్ పొట్లం' మూవీలో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్‌కు వెళ్లిన ఈ భామ అక్కడ కొన్ని చిత్రాలు, వెబ్ సిరీస్‌లతో అలరించింది. ఆ తర్వాత 2022లో 'ఇండియా లాక్‌డౌన్' అనే చిత్రంలో నటించిన ఆమె, ఆ తర్వాత కొంతకాలం సినిమాలకు దూరంగా ఉన్నారు. సరిగ్గా నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆమె మళ్లీ టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించనున్నారు. వరుణ్ సందేశ్‌తో కలిసి శ్వేతా బసు ప్రసాద్ చేస్తున్న ఈ రీఎంట్రీ మూవీపై అప్పుడే భారీ అంచనాలు క్రియేట్

## చాలామంది హీరోయిన్లు స్టార్‌డమ్ భ్రమలో బతుకుతున్నారు..

బాలీవుడ్ సీనియర్ నటి అమీషా పటేల్ సోషల్ మీడియాలో అభిమానులతో ముచ్చటించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమాల ప్రమోషన్స్ సమయంలో కొందరు హీరోయిన్లు భారీగా సిబ్బందిని వెంటేసుకుని తిరగడంపై ఆమె స్పందించిన తీరు చర్చనీయాంశంగా మారింది. 'షూటింగ్‌ల సమయంలో నిర్మాతల ఖర్చుతో చాలా మంది హీరోయిన్లు తమతో పాటు పెద్ద సంఖ్యలో సిబ్బందిని తీసుకువెళ్లడం గురించి మీరేమనుకుంటారు? అని ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. చాలా మంది నటీమణులు తమ స్టార్‌డమ్‌ను తప్పుగా అర్థం చేసుకుంటూ భ్రమలో బతుకుతున్నారని విమర్శించారు. సినిమా ప్రమోషన్స్ కోసం నిర్మాతల ఖర్చుతో వారు తీసుకెళ్లే సిబ్బంది ఖర్చు.. ఆ సినిమా మొదటి రోజు కలెక్షన్ల కంటే చాలా ఎక్కువగా ఉంటోందని మండిపడ్డారు. అదే నిర్మాత డబ్బులు ఇవ్వకపోతే సొంత ఖర్చులతో వాళ్ళు అలాగే తిరుగుతారా? అని ప్రశ్నించారు. అయితే ఆమె ఎవరి పేర్లనూ నేరుగా చెప్పనప్పటికీ ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఇక కొత్త సినిమాల గురించి మరో అభిమాని అడగగా.. అమీషా పటేల్ చాలా స్పష్టంగా బదులిచ్చారు. 'బై వన్ గెట్ వన్ ఫ్రీ' ఆఫర్లు, రూ. 99 టికెట్ రేట్లు ఉన్న సినిమాల్లో నటించే ఆసక్తి తనకు లేదని తేల్చిచెప్పారు. అలాంటి పనికిరాని చిన్న సినిమాలు చేయడానికి బదులుగా.. కొన్ని సంవత్సరాలకొకసారి 'గదర్' లాంటి పెద్ద విజయాన్ని ఇవ్వడమే తనకిష్టమని చెప్పారు. త్వరలోనే బాక్సాఫీస్ వద్ద మరోసారి పెద్ద సంచలనం సృష్టిస్తానని అన్నారు.



## నాని 'ది ప్యారడైజ్'కు సెన్సార్ షాక్.. ఏకంగా అన్ని కట్స్‌తో తగ్గిన రన్‌టైమ్?




'దసరా' వంటి సంచలన విజయం తర్వాత నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కలయికలో వస్తున్న మూవీ 'ది ప్యారడైజ్'. ఈ హై-వోల్టేజ్ మాస్ ఎంటర్‌టైనర్ కోసం నాని అభిమానులు ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఈ సినిమాను సెప్టెంబర్ 24న థియేటర్స్‌లోకి తీసుకురాబోతున్నారు. ఈనేపథ్యంలో.. తాజాగా, ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని (A) సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. సినిమాలోని ఇంటెన్స్ కంటెంట్ కారణంగా సెన్సార్ బోర్డ్ కొన్ని మార్పులు సూచించగా.. మేకర్స్ ఏకంగా 21 కట్స్‌తో ఈ చిత్రాన్ని సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సినిమాలో ఉన్న వయొలెన్స్, హింసాత్మక రక్తపు దృశ్యాలతో పాటు కొన్ని బోల్డ్ అండ్ అసభ్యకరమైన డైలాగ్స్‌ను మేకర్స్ మ్యూట్ చేయడం జరిగిందట.

అలాగే సిగరెట్ బ్రాండ్లు, ధూమపాన సన్నివేశాలతో పాటు పలు రాజకీయ ప్రస్తావనలు, పొలిటికల్ రిఫరెన్స్‌లను కూడా సెన్సార్ నిబంధనల మేరకు సవరించినట్లు టాక్. మొత్తంగా ఈ మార్పుల కారణంగా సుమారు 25 సెకన్ల విజువల్స్‌ను పూర్తిగా తొలగించగా, మరో 1 నిమిషం 25 సెకన్ల సీన్లను మోడిఫై చేశారట. ఈ సెన్సార్ ట్రిమ్మింగ్స్ అన్నీ పోను.. సినిమా ఫైనల్ రన్‌టైమ్‌ను 2 గంటల 54 నిమిషాల 4 సెకట్లుగా లాక్ చేశారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో నాని సరసన కాయదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తోంది. అన్ని రకాల సెన్సార్ అడ్డంకులను విజయవంతంగా

## 'ఆల్మోస్ట్ నల్లవన్' షూటింగ్ అప్డేట్ ఇచ్చిన దుషారా విజయన్

కోలీవుడ్ టాలెంటెడ్ యంగ్ బ్యూటీ దుషారా విజయన్ వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ జోరుమీదున్నారు. ఇటీవల 'జీడి నాయుడు' సినిమాతో ప్రేక్షకులను అలరించిన ఈ భామ.. తాజాగా మరో ఆసక్తికరమైన చిత్రంతో వస్తున్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఆల్మోస్ట్ నల్లవన్'. ఈ చిత్రానికి ప్రముఖ నటుడు రాజు జయమోహన్ దర్శకత్వం వహిస్తుండటంతో పాటు ఇందులో ప్రధాన పాత్రలోనూ నటిస్తున్నారు. మరో విశేషం ఏమిటంటే.. టాలెంటెడ్ డైరెక్టర్ హెచ్. వినోద్ ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'ఆస్పైర్ ఉబుంటు ఫిల్మ్స్' బ్యానర్‌పై ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో సీనియర్ నటుడు సత్యరాజ్, ఇమ్మాన్ అన్నాచ్చి, తామరై సెల్వి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన మొదటి షెడ్యూల్ విజయవంతంగా పూర్తి కాగా.. తాజాగా, దుషారా రెండో షెడ్యూల్ అప్డేట్ ఇచ్చారు. ప్రస్తుతం రెండో షెడ్యూల్ షూటింగ్ తెన్కాశి పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోందని వెల్లడించారు. అంతేకాకుండా షూటింగ్ స్పాట్‌కు సంబంధించిన కొన్ని ప్రత్యేక ఫోటోలను కూడా ఆమె షేర్ చేయడంతో నెట్టింట వైరల్ అవుతున్నాయి. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రానున్న ఈ సినిమాపై ఇండస్ట్రీలో అప్పడే మంచి అంచనాలు నెలకొన్నాయి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2007/18184, CELL : 8008609999